# కర్నూలు | నంద్యాల
# వార్త

8 సెప్టెంబర్ 2025 | సోమవారం | పేజీలు 4


## ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని.. వైసీపీ నేతల డ్రామాలు

### ఎన్ని కుట్రలు పన్నినా వైసీపీని ప్రజలు నమ్మరు : రాష్ట్ర మంత్రి టి.జి భరత్..

**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి ధరల విషయంలో వైసీపీ వైఖరిని ఖండిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం క్వింటం ఉల్లిని రూ.1200 కొనుగోలు చేస్తుందని ఇదివరకే సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు గుర్తు చేశారు. అయినప్పటికీ వైసీపీ నేతలు ఈ విషయంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధిరాలేదన్నారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఇది చూసి తట్టుకోలేని వైసీపీ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 5 ఏళ్లు రైతులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఏపని లేకుండా కేవలం రైతులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉల్లి సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. వైసీపీ అంటే డ్రామా.. డ్రామా అంటే వైసీపీ అని ఆయన ఎద్దేవా చేశారు. ఎలాంటి



సమస్య లేకున్నా ఏదో ఉన్నట్టు సృష్టించడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. పేపర్ ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారు.

## బ్రహ్మణులకు రాజకీయ..
## ప్రాధాన్యత కల్పించాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్తః** రాష్ట్రంలో బ్రహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని వారి సమస్యలు పరిష్కరించేదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోలూరు సతీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ కే మనోహర్‌రావు, జిల్లా నాయకులు దుర్గం బాలాజీ డిమాండ్ చేశారు. కర్నూలులో ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ బ్రహ్మణుల సాంప్రదాయ వృత్తులు పూజారితనం అధారంగా జీవనం సాగిస్తున్నప్పటికి అధునికత, అన్‌లైన్ సేవల విస్తరణతో ఆలయాల్లో పూజారులు ఆదాయం తీవ్రంగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. చిన్న చిన్న పండుగలకు అధిక ఖర్చులు భరించాల్సి వస్తోందని అవేదన వ్యక్తం చేశారు. విద్యా ఉపాధి అవకాశాల్లో తగినమద్దతు లభించడం లేదని స్వతంత్ర వ్యాపారాల కోసం ఆర్థిక వనరులు అందుబాటులో లేవన్నారు. బ్రహ్మణ సంక్షేమ బోర్డు ద్వారా కొంత మేర చర్యలు తీసుకున్నా అవి సరైన రీతిలో అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రహ్మణ నిధులు కేటాయించాలని కోరారు. బ్రహ్మణుల సామాజిక ఆర్థిక స్థిరత్వం కోసం ప్రత్యేక పథకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఉల్లి రైతులు.. ఆందోళన చెందనవసరం లేదు

- మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి రైతులకు రూ.1200 ల మద్దతు ధర
- ట్రేడర్లు రూ.12ల కంటే తక్కువకు కొనుగోలు చేస్తే.. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రైతుల అకౌంట్లకు జమ
- జిల్లాలో యూరియా కొరత లేదు..
- సమస్యల పరిష్కారం కోసమే "పల్లెకు పోదాం" : జిల్లా కలెక్టర్



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ఉల్లి రైతులు ఆందోళన చెందనవసరం లేదని, మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం క్వింటం రూ.1200 ల మద్దతు ధర ఇస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు..కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో యూరియా సరఫరా, ఉల్లి కొనుగోలు, పల్లెకు పోదాం అంశాల పై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దాదాపు 31 వేల ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారన్నారు. దాదాపు 1.50 లక్షల టన్నుల ఉల్లి పంట దిగుబడి వస్తుందన్నారు.... ఇప్పటికీ మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డు ల ద్వారా 11 వేల 174 టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మద్దతు ధర ఉల్లికి 1200 రూపాయలను ప్రకటించడం జరిగిందన్నారు. మూడవ తేదీ వరకు మార్క్ ఫెడ్ ద్వారా ఇప్పటికీ 1226 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నిన్న ఒక్క రోజే 1600 టన్నుల ఉల్లి వచ్చిందన్నారు. 5 రోజుల్లో వచ్చినంత ఉల్లి కేవలం నిన్న ఒక రోజులోనే వచ్చిందన్నారు.. అందులో 800 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయడం జరిగిందని, మిగిలిన ఉల్లిని కూడా కొనుగోలు చేస్తామన్నారు... టెండర్ ప్రక్రియ యధావిధిగా జరుగుతుందని, టెండర్ లో 12 రూపాయలు కంటే తక్కువ ధర వస్తే, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం ద్వారా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఎట్టి పరిస్థితుల్లో ఉల్లి రైతులకు అన్యాయం జరగకుండా కిలోకు కనీస గిట్టుబాటు ధర 12 రూపాయలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు ఉల్లిని తీసుకొని వచ్చే సమయంలో ఉల్లిని ఆరబెట్టి తీసుకొని రావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అలా అని కోత రాకముందే పంటను కోసి తీసుకొని రావద్దని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ లో ఉల్లి పంట వేసిన ప్రతి రైతుకు క్వింటాల్ కి 1200 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.. బయట చేస్తున్న అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు.. జిల్లాలో ప్రస్తుతం యూరియా కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఈ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి రెండు రోజులకోసారి కలెక్టర్ లతో సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు... జిల్లాలో ప్రస్తుతం 3 వేల 200 టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు..తొలుత కొన్ని మండలాలలో యూరియా సమస్యలు వచ్చాయని, సంబంధిత సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. ఇప్పటివరకు అందరి రైతులకు యూరియా ను సరఫరా చేయడం జరిగిందని, వచ్చే 2 రోజుల్లో 2 వేల 600 టన్నుల యూరియా జిల్లాకు రానుందన్నారు.. యూరియాను తగినంత మోతాదులో వినియోగించుకోవాలని, నానో యూరియాను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు... గత ఏడాది 56 వేల టన్నుల యూరియాను రైతులకు అందచేయడం జరిగిందని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 64 వేల 746 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు... గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇప్పటికే అదనంగా 8 వేల మెట్రిక్ టన్నులు యూరియా ఇవ్వడం జరిగిందన్నారు.. ఖరీఫ్, రబీ సీజన్ లకు ఒకేసారి కాకుండా ఖరీఫ్ కి సంబంధించి యూరియా ఇప్పుడు తీసుకోవాలని, రబీ సీజన్ కి యూరియా మరలా వస్తుందని, అప్పుడు కూడా యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు..రైతులు యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు.యూరియా డైవర్షన్ కు సంబంధించి 5 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం జరిగిందని, 6తి కి సంబంధించి 13 కేసులు నమోదు, 3 లైసెన్సు లు సస్పెండ్ చేయడం జరిగిందని, 4 షో కాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, అదే విధంగా కోటి 5 లక్షల విలువ కలిగిన 402 మెట్రిక్ టన్నుల యూరియా ను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు..అధికారులు 172 యూరియా ను విక్రయించే ఔట్లెట్ లను తనిఖీ చేశారని, అలాగే ప్రైవేట్ షాపుల్లో విఆర్ఓ లేదా విఏఓ ల ద్వారా విక్రయాలను పరిశీలించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు .70 శాతం ప్రభుత్వం ద్వారా అనగా రైతు సేవా..

• వివరాలు 2లో

## రైతు పోరు..
## పోస్టర్ల అవిష్కరణ

**– మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్తః** రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని అందుకు నిరసనగా ఈనెల 9న నంద్యాల జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న అన్నదాత పోరు రైతన్నకు బాసట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా పోస్టర్‌లను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతన్నల యూరియా కష్టాలను చూసి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారన్నారు. అందుకు ఈనెల 9న నంద్యాల జిల్లాలోని ఆర్డీఓ కార్యాలయం ముందు యూరియా కష్టాలతో రైతులన్నలు పడుతున్న ఇబ్బందులపై నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులందరు నంద్యాల బొమ్మలసత్రంలోని వందేమార్ట్ వద్దకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో విఫలమయిందని గ్రామాల్లో యూరియా అరకొరగా పంపిణి చేస్తున్నారని రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు పడుతున్న కష్టాలు తీర్చేందుకు వారి తరుపున వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని అందుకు రైతులందరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అవోపా సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలి

**– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**




**కర్నూలు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్తః** అవోపా సంస్థ మరిన్ని సేవా కార్య క్రమాలు చేస్తు ముందుకు వెళ్లాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని అవోపా సేవాసదన్‌లో జరిగిన అవోపా విద్యానిధి రజతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొనగా ఆయనకు అవోపా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం టీజీ వెంకటేష్ అవోపా విద్యానిధి రజతోత్సవ వేడుకల లోగోను అవిష్కరించారు. అనంతరం ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అలాగే రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లుగా ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను ఆయన అబినందించారు. ఈసందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తు చక్కటి వేషధారణతో ప్రదర్శించి అందరిని అకట్టుకున్న ఆర్యవైశ్య మహిళలను ఆయన అభినందించారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఎంతో నిష్టతో వ్యయప్రయాసాలకోర్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అవోపా కార్యవర్గాన్ని అభినందించారు. అవోపా సంస్థ నిరంతరం కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అభినందించారు. అవోపా విద్యానిధి ద్వారా సహాయం పొందిన వారు జీవితంలో స్థిరపడిన తరువాత మరింత మందికి చదువుకునేలా సహాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య హాస్టల్‌లో చదివిన మై హోమ్ అధినేత ముందుకు వచ్చారన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రుల తరువాత అంతటి స్థానాన్ని గురువులకు ఇచ్చారని గురువును కూడ వారి గౌరవాన్ని పెంపొందించుకునేలా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఐక్యూ పెంచుకోవాలని అప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు రాష్టమంత్రి టీజీ భరత్ ఎమెమ్మెల్యేలందరికి కలిసి కృషిచేశారని అందులో భాగంగానే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అయిందన్నారు. దానికి ఆర్థిక నిధులు వచ్చేలా ముందుకెళ్తాన్నామని వివరించారు.

# నా రేటు.. నా ఇష్టం..!

- : గోదాంలో మగ్గుతున్న ఉల్లి..
- : క్వింటం 100 రూపాయల నుండి 619..
- : నా టెండర్ నా ఇష్టం ..
- : గోదాముల్లో కుళ్ళిపోతున్న ఉల్లి ..
- : దిశా నిర్దేశం లేని ఉల్లిగడ్డలు కొనుగోలు




**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతు నష్టపోకుండా ఉల్లిని క్వింటం 1200 ప్రకారం కొనుగోలు చేయమని ప్రకటిస్తే ట్రేడర్లు మాత్రం అవకాశమే హద్దుగా ఇష్టం వచ్చినట్లు రేటు రాసి టెండర్ వేయడం మిగతా డబ్బులు ప్రభుత్వం నుండి నేరుగా రైతులకు పడే అవకాశం ఉండటంతో ఎవరికివారు నచ్చిన రేటు రాయడం జరుగుతుంది. ముఖ్యంగా శనివారం వరకు 8842 క్వింటాళ్ల ఉల్లిగడ్డలు ఉన్నప్పటికీ ట్రేడర్లు 7263 క్వింటాళ్ల ఉల్లిగడ్డలను క్వింటాం 100 రూపాయల నుండి అత్యధిక ధర 619 రూపాయల వరకు కొనుగోలు చేశారు. అయితే మంచి ఉల్లిగడ్డకు, వర్షంలో తడిసిన ఉల్లిగడ్డకు పెద్ద తేడా లేకుండా తక్కువకు రాయటం బాధాకరమని రైతులు వాపోతున్నారు. అయితే మిగిలిన డబ్బులు ప్రభుత్వం నుండి రైతులకు వస్తాయని ఆలోచనతో రాస్తున్నట్లు రైతులు అంటున్నారు. మార్క్ఫెడ్ ద్వారా 31వ తేదీ నుండి మూడవ తారీకు వరకు నాలుగు రోజుల్లో దాదాపు 12260 క్వింటాళ్ల ఉల్లినీ కొనుగోలు చేశారు. అయితే ఆ ఉల్లిని మొత్తం గోదాంలో భద్రపరిచారు. ఏడవ తేదీ ట్రేడర్లు కోనగా మిగిలిన 1579 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేశారు. అయితే ప్రధానంగా గోదాంలో ఉన్న ఉల్లి కొంతమేర కుళ్లిపోతున్నది. మళ్లీ ఈరోజు కొనుగోళ్ల తో ఆ ఉల్లి బయటకి పంపియలేక కొన్న ఉల్లిని ఎక్కడ ఉంచాలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఉల్లిని ఎంత త్వరగా బయటికి పంపిస్తే అంత మేలు అవుతుందని అధికారులు దిశా నిర్దేశం చేస్తున్నారు ముఖ్యంగా రైతుబజార్లకు పంపే ఉల్లిని ఇక్కడ ఉన్న రేటు కంటే తక్కువ ధరకు అయినా సరే పంపించమని స్వయంగా అధికారులకు ఆదేశించారు. ఈరోజు జరిగిన బహిరంగ వేలం ప్రకటనలో ఎవరు పాల్గొనలేదు. ఎవరికి ఎంత అవసరమో అంతమేరా కిలో 10 రూపాయలు లాగా ఎన్ని సంచులు అవసరమో అంతమేరా అమ్మటానికి అధికారులు ముందుకు వచ్చారు. అయితే ఈరోజు దాదాపు మార్క్ఫెడ్ గోదాం నందు బయటి 12 మంది వ్యాపారస్తులు 2980 కిలోల ఉల్లిని కొనుగోలు చేశారు. ఇంత తక్కువలో ఉల్లి కొనుగోలు జరిగితే మొత్తం ఉల్లి అయిపోయేసరికి మురిగి పాడవడం కచ్చితంగా జరుగుతుందని ప్రజలు అంటున్నారు. అయితే వేరే



జిల్లాల మార్కెట్ యార్డులకు దాదాపు 350 టన్నులు, రైతు బజార్లకు 50 టన్నుల ఉల్లిని పంపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరి దీనికి అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ముఖ్యంగా మార్కెట్ యార్డ్ కు అత్యధిక ఉల్లి రావడంతో నిల్వ ఉంచిన ఉల్లిని బయటికి పంపిస్తేనే రైతులు తెచ్చే ఉల్లిని యార్డులోకి వచ్చే పరిస్థితి ఉందని ఆదివారం ఉల్లితో వచ్చిన వాహనాలను బయటే నిలబెట్టడం జరిగిందని రైతులు, ప్రజలు అంటున్నారు.

# ప్రశాంతతకు.. భంగం..!

- సోషల్ మీడియాలో పెరుగుతున్న మతపరమైన ప్రచారాలు
- మత ఘర్షణలకు అడ్డుకట్ట వేసిన సిఐ
- సైలెంట్ గా ఉంటాడు.. బయట వైలెంట్ అంతటినీ తుడిచి పెడతారు..!
- రాబోయే ముప్పును ముందుగా కనిపెట్టి అరికడుతున్న సిఐ
- ఖాకీ పై కక్ష సాధింపు చర్యలకు కేటుగాళ్లు
- ప్రజల రక్షణకు అంకితభావం.. సి.ఐ. శ్రీనివాసులు..!



జనం కోసం బతికే ఏకైక వ్యవస్థ పోలీసు. ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడి, త్యాగాల కోసమే పుట్టిన వ్యవస్థ పోలీసు. దేశ సరిహద్దులలో ఎండనక, వాననక, చలిని లెక్క చేయకుండా మనల్ని కావాడే వాళ్లు సైనికులు. మరి మన సమాజంలో చుట్టూ వున్న శక్తులను నుంచి కాపాడేదే పోలీసు వ్యవస్థ. ఆ వ్యవస్థ వుందనే నమ్మకం, ధైర్యంతోనే మనం నిశ్చింతగా బతుకుతున్నాం. పోలీసులే లేకుంటే ఒక్క క్షణం కూడా గడవదు. సమాజ భద్రత సాగదు. సమాజంలో మంచి వుంటుంది. చెడు వుంటుంది. చెడు మీద మనం విజయం సాధించాలంటే కూడా మనకు పోలీసు అవసరం. పోలీసు వృత్తి అంటే అంత సామాన్యమైనది. తెగింపుతో కూకుడున్నది. ప్రజల ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు పెట్టేది. ఏ పోలీసు అధికారి అన్యాయానికి గురైన వారిని ఇబ్బందులకు గురి చేయాలని అనుకోరు. వాళ్లు మనుషులే.. వారిలోనూ మానవత్వం వుంటుంది. ఖాకీ దుస్తులు వేసుకున్నంత మాత్రాన వారిది కరుకు గుండె కాదు. పోలీసులంటేనే సమాజ రక్షకులు. ఆ విషయం ప్రతి పోలీసుకు తెలుసు. అలాంటి వ్యవస్థ ఇప్పుడు కొంతమంది మత ప్రచార కేటుగాళ్లు నుంచి ఖాకీల పై తప్పుడు ప్రచారం చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు సమాచారం. అలాంటి సంఘటనే ఎమ్మిగనూరు పట్టణంలో చోటు చేసుకుంది.

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :**



**రక్షణకు అంకితభావం – సి.ఐ. శ్రీనివాసులు..!**

ఎమ్మిగనూరులో ఇటీవలి ఒక సంఘటనలో ఆయన ఒకరిని కొట్టిన విషయం కొందరికి అర్థం కాక తప్పుగా అనిపించింది. కానీ ఆ చర్య వెనుక ఉన్న ఉద్దేశ్యం చాలా గొప్పది. ఆ కఠిన నిర్ణయం తీసుకోకపోతే పెద్ద మత ఘర్షణలు జరిగి అనేక నిరపరాధులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేది. సమాజంలో కొన్నిసార్లు జరిగే ఉద్రిక్త పరిస్థితులను అదుపు చేయడం చాలా కష్టం. ఒక చిన్న తప్పిదం జరిగినా పెద్ద స్థాయిలో మత ఘర్షణలు, అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయంలో కఠిన నిర్ణయం తీసుకోవడం చాలా అవసరం. ఆ సందర్భంలో సిఐ ఒకరిని కొట్టటం జరిగినా, అది వ్యక్తిగతంగా కాదు – ప్రజల శాంతి భద్రత కోసం, పెద్ద సమస్యలు తలెత్తకుండా చూసేందుకు తీసుకున్న చర్య మాత్రమే. ఆ ఒక్క కఠిన చర్య వల్ల పెద్ద ఎత్తున మత ఘర్షణలు ఆగిపోయాయని చెప్పవచ్చు. సమాజ శాంతి భద్రత కోసం ఒకరిపై కఠిన చర్య తీసుకోవడం కన్నా వందలాది మంది ప్రజలను రక్షించడం..

• వివరాలు 2లో

## మంత్రాలయంలో భూ కబ్జాల పర్వం..!

- వంక పోరంబోకు స్థలం ఆక్రమణ
- 0.56 సెంట్లను ఆక్రమించిన ఇరు పార్టీల నాయకులు
- నిద్రావస్థలో రెవెన్యూ అధికారులు
- సోషల్ మీడియాలో కబ్జా వ్యవహారం వైరల్



**మంత్రాలయం, సెప్టెంబరు7, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో భూకబ్జాల పర్వం కొనసాగుతోంది. ప్రభుత్వ స్థలం కనబడితే చాలు అక్రమార్కులు ఆక్రమించేస్తున్నారు. ఇందులో భాగంగా మంత్రాలయంలోని ఎన్‌ఏపీకీ వెళ్లే దారిలో సర్వేనంబర్ 36/1లో ఉన్న 0.56 సెంట్ల వంక పోరంబోకు స్థలం ఉంది. అయితే ఈ స్థలంపై మంత్రాలయంలోని టీడీపీ, వైసీపీ నాయకుల కన్ను పడింది. ఈ స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయాలని అనుకున్నారు. దీన్ని గత నాలుగు రోజుల నుంచి ఆచరణలో పెట్టారు. జేసీబీతో మొక్కలను, ముళ్ల కంపలను తొలగించి చదును చేశారు. ఇందులో టీడీపీ, వైసీపీ ఇరు పార్టీల నాయకులు ఉన్నారు. మంత్రాలయంలో ఇంత యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం నిద్రావస్థలో ఉన్నారు. కనీసం సమాచారం తెలుసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారం ఆనోటా ఈనోటా పాకి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెకట్క్, ఆదోని సబ్‌కలెక్టర్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మేల్కొని ప్రభుత్వ భూములు కబ్జాలు కాకుండా ఆపుతారా లేక మామూళ్లు, ఒత్తిళ్లకు తలొగ్గి వదిలేస్తారా అనేది వేచి చూడాల్సి ఉదిఏ...

**– తహసీల్దార్ రమాదేవి వివరణ :** ఈ విషయంపై తహసీల్దార్ రమాదేవిని ప్రభాతవార్త వివరణ కోరగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాలేదని, ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాధితులను పరామర్శించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, సెప్టెంబర్7, ప్రభాతవార్త :** పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలులోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అదేవిధంగా చందోలి గ్రామానికి చెందిన చిన్నారులు సుచిత్ర,రక్షితలు నగరంలోని ఆకాష్ ఆసుపత్రిలో చేరారు.ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆదివారం కర్నూలు నగరంలోని ఆయా ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి చిన్నహుల్తి సర్పంచ్‌ను, చిన్నారులను పరామర్శించి ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆమె వైద్యులను కోరారు.ఏ కష్టం వచ్చిన దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి కుటుంబం ఉందని మరవవద్దన్నారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు

: ఈనెల 9న ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన : మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి






**ఆత్మకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకొని జెబులు నింపుకుంటున్నది వాస్తవం కాదా అని శ్రీశైలం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ప్రభుత్వ పెద్దలను నిలదీశారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్న దాతపోరు కార్యక్రమం పోస్టర్‌ను మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతన్నలను యూరియా కొరత తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందన్నారు. కూటమి నాయకుల కనుసన్నల్లో యూరియా బస్తాలు పక్క రాష్ట్రలకు తరలిపోతుంటే నియంత్రించడంలో వ్యవసాయ అధికారులు, పోలీసులు విఫలం చెందారని మండిపడ్డారు. వైసిపి పార్టీ ఆధ్వర యంలో ఈనెల 9వతేదిన ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయం వద్ద రైతులతో కలసి యూరియా కొరతపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల నుండి రైతులు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఫిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, మండల అధ్యక్షులు రాజామోహన్‌రెడ్డి, రాష్ట్ర మాజీ హాజ్‌కమిటి చైర్మన్ మోమిన్ అహ్మద్ హుసేన్, మైనార్టీ వైసిపి నాయకులు అంజాద్‌బాష, కౌన్సిలర్లు, మహిళ నాయకురాలు దరగమ్మ, షఫివూన్, తదితరులు పాల్గోన్నారు.

# ఎల్లార్తి దర్గాల ఉరుసు పోస్టర్ విడుద

**హోళగుంద, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**



మండల పరిధిలో ని ఎల్లార్తి గ్రామంలో వెలిసిన హజరత్ షే క్షావలి షాషావలి దర్గాల ఉరుసు మహోత్సవ కార్యక్రమల పోస్టర్లను హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ దర్గా నిర్వాకుడు షఫీర్ ఖాన్ టిడిపి మండల కన్వీనర్ వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంధం:18 సెప్టెంబర్ 2025 ఉరుసు: 19 సెప్టెంబర్ 2025 జీయరత్: 20 సెప్టెంబర్ 2025 తేదీల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు కావున భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉరుసు మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ గౌడ్ సర్దార్ బందప్ప మల్లయ్య వాసిమ్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# 9న రైతు సమస్యలపై ఆర్డీఓ కార్యాలయం ముట్టడి

- రైతుల సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వంపై పోరాడుదాం - వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ కిట్టు

**దేవనకొండ, సెప్టెంబరు7, ప్రభాతవార్త;**



రైతుల సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వంపై పోరాడుదామని వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ కిట్టు అన్ననరు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన రైతు సమస్యలపై అన్నదాత పోరుబాట కార్యక్రమం ద్వారా పత్తికొండలోని ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియాను అందించలేక పోయిందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యిందన్నారు. అన్నదాతలందరూ ఏకమై కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. 9న చేపట్టే ఆర్డీఓ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- దేవనకొండ సీఐ వంశీనాథ్ - రౌడీ షీటర్లకు సీఐ కౌన్సెలింగ్

**దేవనకొండ, సెప్టెంబరు7, ప్రభాతవార్త;**



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని దేవనకొండ సీఐ వంశీనాథ్ ఆదేశించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. రౌడీ షీటర్లు మంచి నడవడికను అలవర్చుకోవాలని, పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు.

# ఉల్లి రైతులు.. ఆందోళన చెందనవసరం లేదు

**(మొదటి పేజీ తరువాయి ) :** కేంద్రాల ద్వారా 30 శాతం మాత్రమే ప్రైవేట్ డీలర్ల దగ్గర యూరియా ఉంచుతున్నామని కలెక్టర్ తెలిపారు. యూరియా లభ్యత, ఉల్లి కొనుగోళ్లు, నానో యూరియా వాడకం పై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పల్లెకు పోదాం అనే వినూత్న కార్యక్రమాన్ని నిన్నటి నుండి ప్రారంభించడం జరిగిందన్నారు.. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా 80 మంది ప్రత్యేక అధికారులను గుర్తించి నియమించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు... సంబంధిత అధికారులు గ్రామం మొత్తం తిరిగి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అక్కడే పరిష్కరిస్తారన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు, హాస్పిటల్స్, హాస్టల్స్, రైతు సేవా కేంద్రాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు తదితర ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేయడం, అలాగే పారిశుధ్యం, రోడ్లు, నీటి సరఫరా, ఇళ్ళ నిర్మాణాలు తదితర అంశాలను కూడా పరిశీలించి, నిర్దేశించిన ప్రొఫార్మా లో పొందుపరచి ఆన్లైన్ పోర్టల్ లో అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు..ఏ శాఖకు సంబంధించిన సమస్యను ఆ శాఖల లాగిన్ లకు పంపించి సంబంధిత హెచ్ ఓ డి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు..సమస్యలను ఆర్థిక, ఆర్థికేతర సమస్యలుగా విభజించడం జరిగిందన్నారు. ఆర్థిక సమస్యలకు సంబంధించి ఏ పథకం కింద అర్హత ఉంటే ఆ పథకం కింద చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా 6 నెలల్లో జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల తనిఖీలు పూర్తవుతాయన్నారు... కేవలం నిన్నటి రోజున దాదాపు 25 సమస్యలు పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు యూరియా అమ్మే వారిని, అదే విధంగా తెలంగాణ, కర్ణాటక సరిహద్దులకు అక్రమంగా సరఫరా చేసే వారి పై 5 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.. అన్ని బార్డర్ చెక్పోస్టుల వద్ద పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్, విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులతో చెక్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ తో కలిసి జాయింట్ రైడ్ లు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఉల్లిని ప్రభుత్వం ప్రకటించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతోందని, తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేస్తున్నారని, అలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎస్పీ సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని ఎస్పీ సూచించారు.

# ప్రశాంతతకు.. భంగం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎంతో గొప్పదని ఆయన నిరూపించారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ కు ఎంతో మంది సిఐలు, ఎస్ఐ లు వచ్చి విధిలు నిర్వహించి వెళ్లి పోయారే తప్ప.. ప్రజలతో పాటు పోలీసులు కూడ ఉత్సవాలు జరుపుకోవాలని అనే ఆలోచనలో తీసుకువచ్చి ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బందితో వేడుకలు జరుపుకోవడం చూస్తే ఆ అధికారి పనితీరు ఏలాంటి దో అర్థం చేసుకోవచ్చంటున్నారు ప్రజలు.. సిఐ శ్రీనివాసులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తున్నారు. ఉత్తమ సేవా పథకాలు, ప్రశంసా పత్రాలు, అవార్డులు అందుకోవడం ఆయన కృషికి నిదర్శనం. న్యాయం కోసం, శాంతి కోసం, ప్రజల రక్షణ కోసం ఆయన తీసుకునే ప్రతి చర్య ప్రశంసనీయమే. సాధారణ పోలీస్ కాదని, నిజమైన రక్షకుడని ఆయన తన సేవల ద్వారా నిరూపిస్తున్నారు. క్రమశిక్షణ, ధైర్యం, సేవాభావం కలిసిన ఒక మంచి అధికారిగా గుర్తింపు ఉంది. మన సమాజానికి ఇలాంటి అధికారులు దొరకడం గర్వకారణం. ప్రజల రక్షణ కోసం తీసుకునే కఠిన చర్యలను తప్పుగా కాకుండా సమాజహితం దృష్ట్యా అర్థం చేసుకోవడం ముఖ్యం. రాష్ట్ర, జిల్లా పోలీసు శాఖ యంత్రాంగం స్పందించి ఎమ్మిగనూరు పట్టణ సిఐ పై సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలను పట్టించుకోకుండా ఇలాంటి పోలీసు అధికారికి ఫుల్ పవర్ ఇస్తే.. సామాన్యులకు పూర్తి స్థాయిలో న్యాయం దక్కుతుందని భావిస్తున్నారు.

# శిల్పా వెంచర్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్తః**



శిల్పా డెవలపర్స్ సంస్థ ప్లాట్స్ అమ్ముకునే సమయంలో చెప్పిన రీతిగా ఇప్పుడు కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని కాలనీవాసుల సమస్యలు యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రాంగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆళ్లగడ్డ శిల్పా వెంచర్‌లోని శిల్పానేకర్ హోమ్స్ క్లబ్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ శిలా ్వ డెవలపర్స్ సంస్థ కరపత్రంలో పొందుపరిచిన సౌకర్యాలు కాలనీవాసులకు కల్పించడం లేదు. వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌లోనే కార్పస్ ఫండ్ కట్టమని ఒత్తిడి తెచ్చి 2023 నుండి మనలినే మెయింటెన్స్ తీసుకోమన్నట్లు చెప్పి చేతులు దులుపేసుకుంటున్నారు. ఇప్పటికైనా శిల్పా యాజమాన్యం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు కేపివి సుబ్బారావు, శేఖర్‌రెడ్డి, కోశాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా రాణించాలి

- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ
- అక్షిత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కుట్టుమిషన్ల పంపిణీ

**దేవనకొండ, సెప్టెంబరు7, ప్రభాతవార్త;**



మహిళలు ఆర్థికంగా రాణించాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బంటుపల్లి గ్రామానికి చెందిన మహిళలకు 50 శాతం సబ్సిడీతో సుమారు 70 కుట్టు మిషన్లను అక్షిత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ చేతులమీదుగా అందించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అక్షిత ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్, టీడీపీ నాయకులు మల్లెపల్లె రంగడు, రాజశేఖర్‌గౌడ్, మల్లికార్జునగౌడ్, నాగరాజుగౌడ్, గిడ్డయ్యగౌడ్, ఉమేష్, వీరయ్య పాల్గొన్నారు.

# కొలిమిగుండ్లలో వెలిగిన వీధి లైట్లు

: వార్తకు స్పందన

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో 7న వీధిలైట్లు వెలగలేదని ప్రభాతవార్తలో వచి ్చన కథనానికి స్పందించి 24 గంటల్లో సర్పంచ్ శివ రాంకో వారు నిరి ్మంచిన వీధిలైట్లను వెలిగించారు. వెలిగిన వీధి లైట్లలో కొన్ని వెలగలేదు వాటిని కూడ వెలిగిస్తే మండల కే ంద్రంలోని ప్రజలు సంతోషిస్తారని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా సంపూర్ణ చంద్రగ్రహణం, పౌర్ణమి పూజలు

**నంద్యాల హౌస్పటల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:**



శ్రీ అచల పరిపూర్ణ యోగానంద ఆశ్రమంలో సంపూర్ణ చంద్రగ్రహణ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ శ్రీ అమ్మస్పటిక అమరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం శ్రీఅచల పరిపూర్ణ యోగానంద పాములేటిస్వామి ఆశ్రమంలో సంపూర్ణ చంద్రగ్రహణం, పౌర్ణమి వేడుకలు పురస్కారించుకొని లోక కళ్యాణ కోసం సామూహిక యజ్ఞ, విశేష పూజలు నిర్వహించినట్లు ప్రముఖ యోగా గురువులు యోగానంద గురూజీ తెలిపారు. భక్తులకు దాత వెంకటేశ్వరరెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు.

# సమాజ శ్రేయస్సుకు పాటుపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

**పత్తికొండ, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**




ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సుకు పాటుపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య తెలిపారు. ఆదివారం స్తానిక శాంతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామచంద్రయ్య, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.జనార్ధన్, రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ,రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి,హారయ్యారు. ఈ సంధర్భంగా నాయకులు మాటాల్డఉతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై భోధనేతర భారం పడే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం సరైంది కాదన్నారు. ఉత్తమ అవార్డు గ్రహీతలను దుశ్శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల కార్యదర్శి బలరాముడు,నాయకులు కారుమంచి, రామాంజనేయులు, చేతి వృత్తిదారుల సంఘం జిల్ల ప్రధాన కార్యదర్శి కారన్న, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆస్పరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామానికి చెందిన నిరుపేద లక్ష్మిదేవి కుటుంబానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో రూ.5 వేలు నగదు, నిత్యావసర సరుకులు పంపిని చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు శ్రీనువాసులు, పార్టీ మండల కన్వీనర్ అరవింద్ మాట్లాడుతు గత ఆరు నెలల క్రితొం లక్ష్మిదేవి కుమారుడు అరవింద్ అగ్నిప్రమాదంలో ఆయపడ్డాడు. లక్ష్మిదేవి కుటుంబం ఆర్థికంగా చాల ఇబ్బందులలో ఉందని తన కుమారుడి ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బందుల పడుతున్నారని తెలిసి అందజేశామని, పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తితో ఆకుటుంబానికి ఆర్థిక సహాయం చేశామని, అరవిందుకు వికలాంగుల పెన్సన్, తల్లికి వందనం వంటి ప్రభుత్వ పథకాలు అంధించాలన్నారు. భాధిత కుటుంబాన్ని పి-4 కింద దత్తత తీసుకోవాలని వారు కోరారు. కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇమామ్ మౌజన్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**చాగలమర్రి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**




ఇమామ్‌లు, మౌజన్‌ల పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వైకాపా జిల్లా మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ డిమాండు చేశారు. 11నెలలుగా మసీదులోని ఇమామ్, మౌజన్‌ల గౌరవవేతనాల నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ ఇమామ్, మౌజన్‌లకు తోడుగా వైకాపా మైనార్టీ విభాగశాఖ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో ఆదివారం నంద్యాల జిల్లా మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్‌హుసేన్ ఆధ్వర్యంలో ఇమామ్, మౌజన్‌ల గౌరవేతనాల పోస్టరును విడుదల చేశారు. చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్‌సోహెల్, ఆళ్లగడ్డమాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ముల్లాఖాదర్‌బాష, మండల యువజన అధ్యక్షులు వలిసా, పెయింటర్‌షరీఫ్, బురానుద్దీన్, ఫయాజ్, అబ్దుల్లాబబ్లు, గౌస్, పాల్గొన్నారు.

# యూరియాపై రైతులు అందోళన చెందవద్దు

**అవుకు రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్తః**



నంద్యాల జిల్లా అవుకు పట్టణం పరిసర గ్రామాల రైతులు యూరియా కోసం అందోళన చెందవద్దని వ్యవసాయ అధికారిని కలియుమున్నీసా ఆదివారం తెలిపారు. ఆదివారం పట్టణంలోని రైతులకు 23.94 టన్నుల యూరియా వచ్చిందని దీనిని రైతులకు పంపిణి చేసినట్లు తెలిపారు. ఎకరాపైబడి పొలం ఉన్న రైతులకు రెండు బస్తాల యూరియా, ఎకరాకంటే లోబడి ఉన్న రైతులకు ఒక బస్తా యూరియాను పంపిణి చేసినట్లు తెలిపారు. త్వరలోనే రైతులందరికి సమృద్ధిగా యూరియాను అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా పంపిణి కేంద్రం వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎస్ఐ రాజారెడ్డి గట్టిబందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఐరన్‌బండలో.. ఇరువర్గాల మధ్య దాడులు ప్రతి దాడులు

- కంట్లో కారంచల్లి రాళ్లు కట్టేలతో దాడి - ఏడు మందికి తీవ్రరక్త గాయాలు

**గోనెగండ్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో శనివారం రాత్రి ఇరువర్గాలకు చెందిన వారు ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఏడు మందికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. అందించిన సమాచారం మేరకు ఐరన్‌బండ గ్రామంలో గొల్ల మునెప్ప కుమార్తెను అదే గ్రామానికి చెందిన బోయ నాగేష్ గత కొన్ని రోజులుగా వేధిస్తున్నాడు. దీంతో ఆమె తనను వేధిస్తున్నట్లు తన తండ్రి గొల్ల మునెప్పకు చెప్పింది. ఈ కారణంగా గొల్ల మునెప్ప బోయ నాగేష్‌ను శనివారం ఉదయం మందిలించాడు. దీన్ని మనసులో పెట్టుకున్న బోయ నాగేష్ తన కుటుంబసభ్యులు, వర్గీలయతో కలిసి రాత్రి గొల్ల మునెప్ప కుటుంబసభ్యులు, వర్గీయులపై కంటో ్ల కారం చల్లి కట్టెలు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో గొల్ల మునెప్పతో పాటు హనుమంతు, చిన్న పెద్దయ్య, పెద్ద పెద్దయ్య, నాగరాజు, రాముడు, రామయ్య లకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. మరో ముగ్గరి మహిళలకు ముకిదెబ్బలు తగిలాయి. గాయాల పాలైన వారికి చికిత్సనిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొల్ల మునెప్ప బోయ నాగేష్ వర్గీయులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే బోయ నాగేష్ తండ్రి బోయ పాండురంగడు తన కూమారుడైన బోయ నాగేష్‌పై అన్యాయంగా దాడికి గొల్ల మునెప్ప వర్గీయులు పాల్పడినారంటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇరు వర్గాల ఫిర్యాదు పై విచారణ జరిపి గొల్ల మునెప్ప వర్గానికి చెందిన 14 మందిపై బోయ పాండురంగడు వర్గానికి చెందిన వారిపై 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.

# సెల్ఫ్ డిఫెన్స్.. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

- డిఎస్పీ కె ప్రమోద్

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్తః**

ప్రతి అమ్మాయి సెల్ఫ్ డిఫెన్స్ తప్పనిసరిగా నేర్చుకోవాలని సెల్ఫ్ డిఫెన్స్ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా క్లిష్ట పరిస్థితులలో వారిని రక్షించుకునే ధైర్యాన్ని ఇస్తుందని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ తెలిపారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచన మేరకు శక్తి కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ శక్తి బృందం తైక్వాండో అసోసియేషన్‌తో కలిసి పడకండ్ల, బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 15 రోజుల పాటు మహిళా విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో సుమారు 80 మంది విద్యార్థినులు పాల్గొని తైకా ్వండో ప్రాథమిక పద్ధతులను నేర్చుకున్నారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సిఐ యుగంధర్, ఎస్ఐ నగీన, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పిర్దోస్, అధ్యాపకులు విద్యార్థునులు పాల్గొన్నారు.



# 9న తలపెట్టిన రైతుపోరుబాట కార్యక్రమంలో రైతులు పాల్గొని విజవంతం చేయాలి

**- వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి**



**పగిడ్యాల, సెప్టంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రవైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 9వతేదీన తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమంలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలనీ వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో ఆదివారం ఆయన స్వగృహంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తల మధ్యన పోరుబాట గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడు మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ ఎరువుల బ్లామార్కెట్‌కు తరలిపోతున్నాయని, రైతన్నలకు అండగా వైయస్సార్‌సిపి వుంటుందన్నారు. యూరియాతో సహ రైతులకు అవసరమైన ఎరువులను వెంకటనేపంపిణీ చేయాలనీ, బ్లాక్‌మార్కెట్‌ను నియంత్రించాలనీ ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు గిట్టుబాటుధర కల్పించాలనీ, ఉచితపంటల బీమాను పునరుద్ధరించాలన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలనీ కోరుతూ ఈనెల 9వతేదీన తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమంలో బాగంగా ఆత్మకూరు ఆర్డీఒకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందనీ, కావున ప్రజాసంఘాలు భైరెడ్డి సిద్దార్థరెడ్డి అభిమానులు వైఎస్ఆర్‌సిపి అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలనీ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, వైఎస్ఆర్‌సిపి పగిడ్యాల అధ్యక్షుడు రాయపు నీలకంఠేశ్వరరెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు షేక్ సద్దాహుశేన్, నాయకులు భానుప్రసాదరెడ్డి, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షులు శేషన్న, జిఎం రెడ్డి, వార్డు సభ్యులు సాంబ పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ సెంటర్‌లో యూరియా పంపిణీ

**రుద్రవరం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన రుద్రవరంలోని మనగ్రోమోర్ సెంటర్‌లో కోరమాండల్ కంపెనీ వారి యూరియా బస్తాలను ఆదివారం రైతులకు పంపిణీ చేశారు. మన గ్రోమోర్‌సెంటర్‌లో యూరియా పంపిణీ జరుగుతున్నట్లు సమీప గ్రామరైతులకు సమాచారమందడంతో యూరియా కోసం రైతులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సన్న చిన్న మధ్యతరగతి రైతన్నలు అధికంగా తరలి రావడంతో ప్రతిరైతుకు పొలం విస్తీర్ణాన్ని బట్టి రెండు నుంచి ఐదుబస్తాలను మన గ్రోమోర్ సెంటర్‌లో వ్యవసాయ అధికారిణి సుమతి ఆధ్వర్యంలో మన గ్రోమోర్ మేఏజర్ రవికుమార్ ఆన్‌లైద్వారా పంపిణీ చేశారు. రైతులు పెద్దసంఖ్యలో తరలి వచ్చినప్పటికి ఎటువంటి తోపులాటలు ఘర్షణ వాతావరణంలేకుండ ప్రశాంతంగా స్టాకు ఉన్నంతవరకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు రవికుమార్ తెలిపారు. యూరియా తీసుకుని వెళ్లేందుకు రైతులు ట్రాక్టర్లు, ఆటోలు వంటి వాహనాతో పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మన గ్రోమోర్ సెంటర్ వద్ద రద్దీ వాతావరనం ఏర్పడింది. ప్రైవేట్ మార్కెట్ దుకాణాలలో యూరియా బస్తా రూ.300 నుంచి 500కు కొనుగోలు చేసిన రైతులకు మన గ్రోమోర్ సెంటర్‌లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు యూరియా బస్తా రూ.266.50పైసలకు పంపిణీ జరుగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**: ఎపి రైతుసంఘం డిమాండ్**

**రుద్రవరం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**



మండలంలోని కోటకొండ గ్రామంలో అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు జంగిటినారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుదు, మండల అధ్యక్ష, కార్యదర్శులు గురిడి,కేశాలు, మండల నాయకులు నాగేశ్వరరావు,మల్లేష్, నారాయణ, చంద్ర, తదితరులు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ జంగిటి నారాయణ తనకు ఉన్న ఐదెకరాల పొలంతో పాటు అదనముగా మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని ఐదు సంవత్సరాలుగా వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టి రూ.20లక్షల వరకు అప్పులు చేశారన్నారు. పండిన పంటలకు సరైన ధర లేక, దిగుబడి తక్కువగా రావడంతో అప్పులు చెల్లించలేకపోయారన్నారు. వ్యవసాయంపై పెట్టుబడులు విపరీతంగా పెరగడం కూడ అధికంగా అప్పులు కావడానికి కారణమన్నారు. ప్రభుత్వాలు సకాలంలో పండిన పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయలేకపోవడం మూలంగా అప్పులకు వడ్డీలకు వడ్డీలుపెరిగి చివరికి అప్పుల భారంతో మానసికంగా కృంగిపోయి అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక గడ్డిమందుసేవించి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రైతు మృతితో కుటుంబం వీధినపడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.10లక్షల ఆర్థికసాయం చెల్లించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా వ్యవసాయపెట్టుబడులు విపరీతంగా పెరిగాయన్నారు. సకాలంలో మద్దతు ధరలు ప్రభుత్వాలు అమలు జరుపకపోవడం మూలంగా మధ్యదళారుల దోపిడీకి అనునిత్యం రైతులు గురవుతూ తక్కువ ధరలకు పంటలను అమ్ముకుని నష్టపోతున్నారన్నారు. ఫలితంగా రైతాంగం చేసిన అప్పులు రెట్టింపు అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు పెరగకుండ ఉండేందుకు ప్రభుత్వాలు రైతాంగం పండించిన అన్నిరకాల పంటలను స్వామినాథన్ కమీషన్ సూచన ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వాలే రైతుసేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండ ఆదుకోవాలన్నారు. అప్పులబారి నుంచి రైతాంగాన్ని ఆదుకునేందుకు రైతుల పంట రుణాలన్నింటినీ రద్దుచేయాలని ప్రభుత్వాలను కోరారు.

## జూటూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ నాయిని సావిత్రమ్మ

**- మాం ద్ర, ఎమ్మెల్యే సహకారంతో నిధులు**

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ః**



పాములపాడు మండలం జూటూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ నాయిని సావిత్ర, ఎంపీడిఓ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు నాయిని మద్దిలేటి, నాయిని కృష్ణయ్య, నాయిని ఉపేంద్ర, నాయిని మధుసూధన్‌రావు, అర్జున్ గౌడ్, అబ్దుల్ హాఫీజ్‌లు భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ సావిత్రమ్మ మాట్లాడుతూ మాంద్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్యల సహకారంతో గ్రామంలోని పీర్ల చావిడి నుండి యాదవ గేరి వరకు రూ.4.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యం కోసం రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. మాంద్ర, ఎమ్మెల్యేకు కృతజ్ఞ తలు తెలిపారు. గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా ఇబ్బందులు కలిగిన రోడ్లన్నింటిని అంచలవారిగా సీసీ రోడ్ల నిరా్మణం చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి త్రాగునీటి సమస్య లేకుండా ప్రజలకు తాగునీటిని అందించడం జరిగిందన్నారు. గత ఐదుసంవత్సరాలుగా గ్రామానికి సేవచేసే అవకాశాన్ని కల్పించిన ప్రజలందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పంచాయితీ రాజ్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి సలాం, టీడీపీ నాయకులు మనోహర్, బలిజ శ్రీను, జనార్థన్, రమేష్ ఆచారి, తిరుపతయ్య, పాల్గొన్నారు.

## 9న రైతు పోరుబాట విజయవంతం చేయండి

**నందికొట్కూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**

యూరియా ఎరువులను బ్లాక్ మార్కెట్‌పై పోరాటం చేస్తున్న అన్నదాత రైతన్నకు మద్దతుగా వైయస్సార్సీపి ఈ నెల 9న ఛలో ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం కార్యాక్రమాన్ని జయప్రదం చేయాలని వైయస్సీర్సీపి నాయకులు పిలుపు నిచ్చారు.ఆదివారం నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్.దారాసుధీర్, వైసిపి రాష్ట్ర యువజనన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు స్తానిక పార్టీ కార్యాలయం వద్ద అన్నదాత పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు రైతులు ఎరువుల కొరత మరియు బ్లాక్ మార్కెట్‌ను వ్యతిరేకిస్తూ సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని కావున రైతులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి టౌనన్ ప్రెసిడెంట్ మన్సూరు అహ్మద్,పార్టీ మండల కన్వీనర్ అశోక్‌రెడ్డి, ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు కోకిల రమణారెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధూరిగౌడ్, రైతు విభాగం నాయకులలు మహేశ్వర్‌రెడ్డి, గోవిందురెడ్డి, బాబు, ఉపేంద్రరెడ్డి, చింతావిజ్జి, లడ్డు, భార్గవ్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాజాబేగ్‌కు అరుదైన గౌరవం

**- సర్వేపల్లి రాధాక్రిష్ణన్ మోమోరియల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న గ్రేడ్-2 హెడా మ్రస్టర్ ఖాజాబేగ్..**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాజాబేగ్‌కు అరుదైన గౌరవం దక్కింది.నేషనల హ్యూమన్ రైట్స్,సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ కర్నూలు సంస్థ సంయుక్తంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఆదివారం సె ంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు.కర్నూలు,నంద్యాల జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ మోమోరియల్ ఎక్సలెన్స్ అవార్డును ఖాజాబేగ్‌కు వారు అందజేశారు.ఖాజాబేగ్ దంపతులకు శాలువ,పూలబోకెతో సన్మానించారు.ప్రస్తుతం ఖాజాబేగ్ తుగ్గలి మండలం రామలింగాయపల్లిలో గ్రేడ్-2 హెడా మ్రస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ గురువుల గొప్పతనంను వివరించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్,ఏపి స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహాబూబ్‌బాష,కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల అధినేత కెవి సుబ్బారెడ్డి, ప్రముఖులు పాల్గొన్నారు.

## నాగలాపురంలో సి.సి రోడ్లకు భూమి పూజ

**గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ః**




గూడూరు మండలం కె.నాగలాపురంలో ఆదివారం సర్పంచ్ నయోమి సి.సి రోడ్లు,మురికి కాల్వల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ పనులకు ఉపాధి హామి పథకం కింద మంజూరైన 35 లక్షల రూపాయలతో నిర్మాణాలను చేపట్టేందు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి హజరైన మండల టీడీపీ కన్వీనర్ సురేష్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లా కెడిసిసి అధ్యక్షుడు డి.విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సహకారంతో ఇక్కడ అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఉపసర్పంచ్,వార్డు సభ్యులు అయ్యమ్మ , ఖాజాహుస్సేన్, అశోక్, లోకరాజు, హైమావతమ్మ, గోపాలరెడ్డి, ధర్మారెడ్డి, తిరుపాలు, అలిపిర, నాగ సుంకన్న, యుగంధర్, రామాంజి పాల్గొన్నారు.

## బిజినవేములల్లో ఘనంగా మహాల పౌర్ణమి వేడుకలు

**: చౌడేశ్వరికి జ్యోతులు సమర్పించుకుని భక్తులు**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**





మహాలయ పౌర్ణమిని పురస్కరించుకుని బిజినవేముల గ్రామంలో భక్తిశ్రద్దలతో భక్తులు చౌడేశ్వరీమాతకు జ్యోతులు సమర్పించుకున్నారు. ప్రతిఏడాది మహాల పౌర్ణమిని పురస్కరించుకుని కోవెలకుంట్ల మండలం లోని బిజినవేముల గ్రామమలో కులాలకు అతీతంగా పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తారు.ఈసందర్బము చౌడేశ్వరీ మాతకు ప్రతి ఇంటి నుండి జ్యోతులు వెలిగించుకుని గుడి వద్ద అమ్మవారికి తమ భక్తిని చాటుకుంటారు. అలాగే కొందరు జ్యోతులను ఎత్తుకుని నృత్యము చేసుకుంటు అమ్మవారిని కొలిశారు ఈ వేడుకలకు మండలంలో నుండే కాకుండా వివిద మండలాల నుండి భక్తులు బారీగా తరలిరావడము జరిగింది.ఈకార్యక్రమంలో కోవెలకుంట్ల మండలాద్యక్షురాలు భీమిరెడ్డి రమాదేవి, అవుకు మండల వైసిపి పార్టి కన్వినరు కాటసాని తిరుపాలురెడ్డి, సిద్దంరెడ్డిరాంమోహన్‌రెడ్డి చిక్కోపల్లిప్రసాదరెడ్డి, బీమిరెడ్డి గ్రామ ఉపసర్పంచు ప్రతాపరెడ్డి మార్కెట్ యార్డు మాజీచైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి, కలుగొట్ల తెలుగు దేశం నాయకులు గడ్డంనాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం అసుపత్రిని అకస్మికంగా తనికీ చేసిన తహశీలుదారు

**వార్తకుకు స్పందన....**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వం అసుపత్రిని తహశీలుదారు పవన్‌కుమారెడ్డి అదివారము అసకస్మికంగా తనికీ చేశారు.గత రెండు రోజుల క్రితము విజృబిస్తున్న విషజ్వరాలు, డెంగు, మలేరియా అనే శీర్శికను వార్త ప్రదానంగా ప్రచురించింది. దీనికి స్పందించన కలెక్టరు ప్రభుత్వం అసుపత్రిని తనికీ చేయాలని తహశీలుదారుకు అదేశాలు జారీ చేయడము అయన అదివారము అసుపత్రిని తనికీ చేసి అక్కడున్న రోగులు ఎవరు ఏ విదమైన జబ్బులతో వచ్చారో అరా తీశారు. అయితే అదికముగా వైరల్ ఫివర్సు ఉన్నాయని అయన తనికీ తేలింది. అలాగే ఇటీవల ఒకనడెంగ్యూ కేసు నమోదు కాగా నంద్యాలకు రేఫర్ చేయించామని అసుపత్రి చీఫ్ డాక్టరు చంద్రశేఖరెడ్డి తహశీలుదారుకు వివరించారు. మలేరియా లేదని వైరల్ ఫివర్సుల కేసులు అదికముగా వస్తున్నాయని అయన వివరించారు.అనంతరము తహశీలుదారు మండల కేంద్రమైన అవుకుకు దిగుమతి అయిన యూరియా స్టాకు పాయంటును తనికీ చేశారు.ఈయన అవుకు ఇంచార్జితహశీలుదారు కావడముతో అక్కడ యూరియా పంపినీలో కాస్త వివాదముగా ఉండటముతో అక్కడ తనికీ చేశారు.



## 15వ తేదీ నుంచి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార రణభేరి జాత

**నందికొట్కూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**



ఈ నెల 15నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ప్రాంతాల నుంచి ప్రచార రణభేరి జాత యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నామని యుటిఎఫ్ నంద్యాల జిలల్లా ప్రధాన కార్యదర్శి ముర్తుజావలి తెలిపారు. ఆదివారం నంది జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్తానిక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన ఇంత వరకు వేతన కమీషన్ నియమించలేదని, నాలుగు విడతల కరువు భత్యం పెండింగ్లఓ ఉందని, సరెండర్ లీవ్ బకాయిలు పేరుకుపోయాయని వీటి సాధన కొరకు ప్రచార రణభేరి జాతాను ఉమ్మడి కర్నూలు జిల్లాలో అళ్ళగడ్డలో ప్రారంభించి నంద్యాల,బనగానపల్లె, డోను మీదుగా కర్నూలు చేరుకుంటామన్నారు. నాయకులు మాటలలో చూపించే ప్రేమ చేతలలో చూపించడంలేదని, కాలయాపన చేయడం వారి ఉద్దేశంగా ఉందని అందుకు నిరసనగా ప్రచార రణభేరి జాత మొదలు పెడుతున్నామని, కావున పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, శ్రీనువాసులు, జగదీష్,మధు, ఎం.శ్రీనువాసులు, నాగేశ్వరరావు, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఆదిబసవయ్య స్వామి 18 వ పుణ్యతిథి

**హుళగుంద, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వందవాగలి గ్రామంలో పుట్టరాజ గవాయి శిష్యుడు అయిన అదిబసవయ్య స్వామి 18వ పుణ్యతిథిని శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా ఆశేష భక్తాదుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా అదిబసవయ్య స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పురవీధుల గుండా ర్యాలీని చేపట్టి కన్నడ భక్తులు పుట్టరాజ గవాయి శిష్యుల సంగీత వాయిద్య కళాకారులు భజన కార్యక్రమాలు చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది బసవయ్య స్వామి 3 వ కుమారుడు అయిన పంపయ్య స్వామి చరిత్రను తెలియజేశారు.1985లో మొదటిసారిగా, బళ్లారి తాలూకాలోని కోలగల్లు గ్రామంలో, వీర అభిమన్యు బయలు ఆట హార్మోనియం మాస్టర్‌గా మారి నటులకు శిక్షణ ఇస్తానని ప్రతిజ్ఞ చేశాడని, వందవగలి గ్రామానికి చెందిన పంపయ్యస్వామి హార్మోనియం సాధనలో నిమగ్నమై ఉన్నారు."సామాజిక. పౌరాణిక నాటకాలు మాత్రమే కాదు. శరణారా మరియు దేవి పురాణాలలో కూడా పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రం గంగావతి తాలూకా కేసరహట్టి, కక్కరగల, నందిహళ్లి, హనుమానహళ్లి, వడ్డు తిమ్మలపూర్,పొరుగు రాష్ట్రం కర్ణాటక సరిహద్దులోని అనేక గ్రామాలలో 2000 కంటే ఎక్కువ బయలు ఆటలో పాత్రలు పోషించారు. ప్రస్తుత కాలంలో బయలు ఆట అభ్యాసం క్షీణించింది. బయలు ఆట గురించి క్రమబద్ధమైన విద్య అవసరం. బయలు ఆట లో స్త్రీ పాత్రల పాడటం, పురుష పాత్రల సంభాషణలు, పదాల ఉచ్చారణ ప్రదర్శనను సవరించాలి. ప్రస్తుత కాలంలో, బయలు ఆట పై ఖర్చు పరిమితిని మించిపోయింది. దీనిని నివారించడానికి బయలు ఆట ఖర్చులో కనీసం అర శాతం సబ్సిడీని ప్రభుత్వం అందించాలి అని పంపయ్య స్వామి అంటున్నారు.

## పోలీసుల అదుపులో మట్టి టిప్పర్లు

**మహానంది, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ః**



అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున గాజులపల్లె సమీపంలోని అంకిరెడ్డి చెరువు నుండి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంలో ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి వెళ్లి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో మట్టి తరలిస్తున్నర టిప్పర్లను స్టేషన్‌కు తీసుకువచ్చారు. అయితే మట్టిని తవ్వే ప్రొక్కులైన్ ఏమైందో అర్థం కావడం లేదు.

## లయోలా స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**తుగ్గలి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లోని లయోలా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రిన్సిపాల్ దివ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతు విద్యార్థులకు అజ్ఞానం నుండి జ్ఞానం వైపుకు నడిపిన వాడే గురువన్నారు. ఉపాధ్యా వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పే ప్రతి ఉపాధ్యాయుడు గురువేనని అభివర్ణించారు.అనంతరం ఉపాధ్యాయులకు మెమోంటోలను అందజేశారు. అలాగే కరస్పాండెంట్‌ను ప్రిన్సిపాల్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, రాయుడు, లాలు, అశోక్, హారిక, శ్రీలత, మమత, రాములమ్మ విద్యార్థులు పాలల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షురాలిగా సిద్దారెడ్డి రేణుక

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త ః**



వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక ఎంపికయ్యారు. ఈసందర్భంగా పెద్దపాడు శ్రీధర్‌రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ స్వగృహం నందు శ్రీదేవమ్మను, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు సమీర్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**గోనెగండ్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామానికి చెందిన బోయ చంద్రన్న (65) అనే వ్యక్తి దోమల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.పోలీసులు అందించిన సమాచారం మేరకు పెద్దమరివీడు గ్రామానికి చెందిన బోయ చంద్రన్నకు భార్య లక్ష్మి,ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వీరు కూలీ పనులు చేసి జీవనం సాగించేవారు,అయితే గత ఐదేళ్ల బోయ చంద్రన్న ఆయాసం,ఉబ్బసం వ్యాధితో బాధపడుతుండేవాడు,పలు చోట్ల వైద్యం చేయించినప్పటికి వ్యాధినయం కాలేదు.ప్రతి రోజు మందులు వాడాల్సి వచ్చేది.నయం కాని వ్యాధితో ఎన్నాళ్లీ జీవితం అని మదన పడేవాడు.అయితే గత రెండు రోజులుగా ఆయాశం ఎక్కువైంది.దీంతో జీవితం పై విరక్తి చెందాడు.శనివారం రాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో బాత్ రూమ్‌లో వెళ్లి అక్కడ దోమల మందును తాగి స్పృహకోల్పోయాడు.దీన్ని గమనించిన కుటుంబసభ్యులు చికిత్సనిమిత్తం హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుంచి మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యచికిత్స చేస్తుండగా కోలుకోలేక ఆదివారం తెల్లవారు జామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైసిపి, టిడిపి కుమ్మకు.. రాజకీయాలు..!?

: స్థానిక సంస్థ ఎన్నికలకు రెండు పార్టీల నేతలు సిద్ధమేనా..
: కూటమి నేతల ఆశాయాలపై నీళ్లు చలుతున్న అధికార నేతలు
: ఇష్టారాజ్యంగా రాజకీయాలు చేస్తూ పార్టీ క్యాడర్‌పై దెబ్బ
: పార్టీ జెండా మోసిన ప్రజల పనులు పక్కకు..!
: వైసిపి పార్టీ నాయకులు పక్కన లేనిది నిద్రపట్టని కూటమి నాయకత్వం



**ఆత్మకూరు,సెప్టెంబర్07,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పార్టీ జెండా మోసిన నాయకులను, కార్యకర్తలను గుర్తు పెట్టుకోని ప్రజలకు కావాల్సి న పనులు చేసి పెట్టే విదంగా పౌరుషం రాజకీయాలు చేయాలని నియోజక వర్గం ప్రజా ప్రతినిధి కూటమి నేతలకు ఇది వరకే ఆదేశాలు జారీ చేశారు. ఓటమి పాలు వైసిపి నేతలను పక్కన పెట్టి కూటమిలో పనిచేసిన నాయకత్వం ఉన్న ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అన్ని విదాలుగా సహాయ సహకరాలు ఉంటాయని పెద్ద ఎత్తున్న ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఈ నేపధ్యం లోనే నంద్యాల జిల్లాలోని ఆ నియోజకవర్గంలో వైసిపి, టిడిపి నేతలు కుమ్మకై కూటమి పాలనలో రాజకీయాని ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్న తీరుపై కొందరు పార్టీ నేతలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం లోని పురపాలక సంఘంలో పౌరుషం ఉన్న రాజకీయాలు చేయలేక వైసిపి నాయకులు, కార్యకర్తల చేతులో కూటమి నాయకులు కీలు బొమ్మల ఉంటూ ఆ పార్టీ నేతలు పక్కన లేనిదే టిడిపి నేతలకు నిద్ర పట్టడం లేదు. మరో నాలుగు నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సన్నహాలకు సిద్ధమవుతు న్నారు. మరో వైపు నమ్ముకున్న ప్రజాప్రతినిధి నికి వెన్నుపోటు రాజకీయాలు చేయాలనదే కొందరు ఆశయంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయాలను గుర్తు చేసుకుంటే ఏ నాయకుడి పక్కన చూసిన వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కనిపిస్తున్నారు. ప్రజాప్రతినిధి నియోజకవర్గంలో పౌరుషం రాజకీయాలు చేస్తుంటే క్రింది స్థాయి క్యాడర్ ఉన్న లీడర్లు ఇష్టారాజ్యంగా రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు ప్రదేశాలలో ఎక్కడ చూసిన వైసిపి నేతలతోనే కూటమి నేతలు కనిపించడం పురపాలక సంఘంలో అందరికి ఆచార్యం గురి చేస్తుంది. ప్రస్తుతం మరో నాలుగు నెలలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నేతలు సిద్ధం అవుతున్న నేపధ్యంలో కూటమి నేతలు నాయకులు,కార్యకర్తలు, పట్టుతప్పుతున్నారా..? లేక పార్టీ క్యాడర్‌ను దెబ్బతీయాలనే విదంగా రహస్య రాజకీయ మంతనాలు కొనసాగి స్తారా..? అనే విషయం తెలియాల్సి ఉంది. రాజకీయంలో అందరిని సమానత్వంగా చూడాలనది కూటమి ఆశయం తోడలు కొట్టి ఆ ప్రజాప్రతినిధి ఓటమి పాలు అవుతారని సవాల్ విసిరిన పార్టీ క్యాడర్ ఆ నేతలతోనే ఈరోజు తిరుగుతుండడం ప్రజలు గమనిస్తునే ఉన్నారు. నియోజకవర్గంలో రాజకీయ విలువలను దిగజారీ మేము ఎవరి మాట వినం అంటూ మా మాటే చలాలంటూ అధికారులు మా కనుచూపు సైగలోనే పనులు చేస్తారనే నేపంతో వైసిపి నాయకులకు, కార్యకర్తలకు కూటమి నేతలు దగ్గర ఉండి ప్రభుత్వ కార్యాలయాలో వారికి కావాల్సి న పనులు చేపట్టడం విశేషం. పార్టీ కోసం పనిచేసిన చిన్నపార్టీ కార్యకర్తను ఏ మాత్రం లెక్కచేయడం లేదు. ఏదైన పని అడుగుతారా అంటూ తప్పించుకోని పోయి వైసిపి నేతలు కార్యకర్తలతో కలసి రాజకీయ మంతనాలు చేస్తున్న టిడిపి క్యాడర్‌పై మరోసారి దెబ్బ పడనుందా అనే విషయం తెలియాల్సి ఉంది. ఏదిఏమైన్నప్పటికి నియో జకవర్గ ప్రజాప్రతినిధి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నేతలకు కావాల్సి న పదవులో అవకాశం కల్పించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలు ప్రజాప్రతినిధి దృష్టికి వెళ్తూన్నాయా లేదో తెలియడం లేదు. పురపాలక సంఘంలో జరుగుతున్న తాజా రాజకీయాలను దృష్టిలో ఉంచుకోని ఏ నాయకుడు. ఏపార్టీలో ఉన్నారు అనే విషయమే తెలియడం లేదు. వైసిపి, టిడిపి పార్టీ నాయకులు కుమ్మకైయారని ప్రజలు ఆ పార్టీ నేతలపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంపై అక్కసుతోనే.. వైసీపీ నేతల డ్రామాలు

: శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు,సెప్టెంబర్07, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ అక్కసుతో రోజుకో కుట్రతో పూర్తిగా బరితెగించిందని శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కుట్రలో భాగంగానే ఎన్డీయే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు అన్నదాత కష్టాల పేరుతో ఆత్మహత్య డ్రామా ఆడించి ప్రభుత్వాన్ని అప్రదిష్టాపాలు చేసేందుకు కుట్రలు పన్నారన్నారు. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం పోలకల్ గ్రామంలో మద్యం బాటిల్‌తో ఆత్మహత్య డ్రామా ఇందులో భాగమేనని మండి పడ్డారు. పండించిన ఉల్లిని కనీసం మార్కెట్ కూడా తేకుండా గిట్టుబాటు ధర లేదు అంటూ వీడియో రికార్డు చేసి ఉల్లికి గిట్టుబాటు ధర లేక పురుగుల మందు తాగి చనిపోతున్నాం అంటూ సెల్ఫీ వీడియోతో రైతుల్లో భయందోళనలు రేకెత్తించేందుకు కుట్ర పన్నారన్నారు. ఖాళీ పురుగు మందుల సీసాలో మద్యం కలుపుకొని తాగి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ సెల్ఫీ విడియోతో నాటకాలడారని ఆరోపించారు. డ్రామా ఆడిన ఇద్దరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ అనుచరులు, వైసీపీ కార్యకర్తలేనని, ఖాళీ చేసిన పురుగుమందుల సీసాలో మద్యం తాగి వాళ్లకు వాళ్లే అంబులెన్సుకు కాల్ చేసుకున్నట్లు అధికారులు గుర్తించిన్నట్లు తెలిపారు. ప్రస్తుతం నాటకం ఆడిన వారి పరిస్థితి బాగానే ఉందని అతిగా మద్యం సేవించడం వల్లే ఇబ్బంది పడినట్లు వైద్యులు తెలిపారన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఈ నాటకం అని అధికారులు ప్రాధమికంగా తేల్చారన్నారు. వీరి వెనుక ఎవరు ఉన్నారు వీరి అసలు ఉద్దేశ్యం ఏంటి అనేది పూర్తిగా దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ డిమాండ్ చేశారు. నాటకం ఆడిన వారికి ప్రస్తుతం ఎటువంటి ఆపాయం లేదని ఎక్కువ మద్యం తీసుకోవడం వల్ల ఇబ్బందులు పడ్డారని డాక్టర్లు వెల్లడించిన్నట్లు తెలిపారు.

## వైసిపి మహిళా అధ్యక్షురాలుగా సిద్ధారెడ్డి రేణుక



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** వైస్ఆర్సీపీ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని ఉమావ ుహేశ్వరమ్మ, మరియు కాటసాని శివ నరసింహారెడ్డి లను మర్యా దపూ ర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం కాటసాని మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు... ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు...

## అన్నదాత రైతు పోరు పోస్టర్లు విడుదల

: వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక




**ఎమ్మిగనూర్ రూరల్ సెప్టెంబర్ 07 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు అన్నదాత రైతు పోరు పోస్టర్లను వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ బుట్ట రేణుక, విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. ఆదివారం ఈ సందర్భంగా బుట్ట రేణుక మాట్లాడుతూ అన్నదాత రైతు పోరు పోస్టర్లను పార్టీ కార్యాలయం నందు నాయకులతో పార్టీ ఇంచార్జి విడుదల చేశారు. అలాగే రేపు 9వ తేదీ ఆర్డిఓ కార్యాలయం నందు రైతు సమస్యల గురించి ఆర్డిఓకు వినతిపత్రం అందజేయాలని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వంలో రైతులను ఆదుకోవడంలో విఫలమైందని ఆమె అన్నారు. రైతు భరోసా అరకురా, క్రాబ్ బుకింగ్, ఇన్సూరెన్స్, యూరియా కొరత, రైతులను పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పూర్తిచేసి, వైద్యం అందేలా వైరల్ ఫీవర్లు , డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు రాకుండా జాగ్రత్తగా పట్టణంలో గ్రామాలలో దోమలకు నివారణగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుట్ట నీలకంఠ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు, పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈనెల 9న నిర్వహించే రైతు పోరును విజయవంతం చేయండి

: ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** రైతు సమస్యలపై ఈనెల9న పత్తికొండ ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట నిర్వహించే అన్నదాత పోరును విజయవంతం చేయాలని ఆలూరు ఎంఎల్ఏ బుసినే విరుపాక్షి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఆలూరు పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఈనెల 9న జరిగే వైకాపా రైతుపోరుకు సంబంధించి పోస్టరును విడుదల చేశారు. ఈకార్యక్రమంలో వైకాపా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎర్రంటివెంకటేష్, ఎస్కే గిరి, మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, దేవనకొండ జెడ్‌పిటిసి కిట్టు, పెద్దవుదురు ఆలూరు ఎంపిటిసి గౌడప్ప, తాలుకా, మండల కార్యవర్గ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పరాజపురంలో గుండెపోటుతో.. రైతు మృతి

– అప్పుల బాధతో ఆగిన రైతు గుండె..
పరామర్శించిన మాజీ ఎంపిపి

**వెల్దుర్తి,సెప్టెంబర్7,ప్రభాతవార్త :** మండలంలోని సర్పరాజపురంలో గుండెపోటుతో రైతు మీసాల పుల్లయ్య(40) మరణించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు రైతు పుల్లయ్య తనకున్న ఎకరం పొలంతో పాటు మరో 2 ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే సకాలంలో వానలు కురవక, పంట దిగుబడులు రాక, వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో దాదాపు రూ.3లక్షల దాకా అప్పులు పెరిగి పోయాయి. అప్పుల వారి నుంచి ఒత్తిడి అధిక మయ్యింది. దీంతో శనివారం ఇంట్లో కుటుంబసభ్యులకు అప్పుల గురించి తెలుపుతూ ఛాతిలో నొప్పి (గుండెపోటు) అంటూ ఒక్కసారిగా కుప్ప కూలాడు. కుటుంబసభ్యులు గమనించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఆ రైతును తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక అదివారం తెల్లవారుజామున ఆరైతు చనిపోయాడు. ఆ రైతు మృతదేహాన్ని కుటుంబసభ్యులు స్వగ్రామమైన సర్పరాజపురంకు తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, గ్రామ తెదేపా నాయకులు క్రిష్ణతో కలిసి ఆ రైతు ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి ఫలాలు ఆ కటుంబానికి వచ్చేలా చేస్తామని ఆ కుటుంబానికి జ్ఞానేశ్వర్‌గౌడ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ తెదేపా నాయకులు క్రిష్ణ. నాయకులు సిద్దనగట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతను.. బ్రతకనివ్వండి : మాజీ ఎమ్మెల్యే శిల్పా

– అన్నదాత పోరు జయప్రదం చేయండి
– ఎమ్మెల్యే బుడ్డాపై విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా



**వెలుగోడు,సెప్టెంబరు7,ప్రభాతవార్త** అన్నదాత పోలంలో సైతం మొదులుకొని పంట దిగుబడి వచ్చే వరకు ఎన్నోఇబ్బందులకు కూటమి ప్రభుత్వం గురిచేస్తుందని అన్నదాతలను బ్రతకని వ్వండి అనిశ్రీశైల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. అదివారం స్థానిక వైకాపా కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో మంగళవారం నిర్వహించబోయే అన్నదాత పోరు ధర్నా కార్యక్రమంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్వహించి ఈ కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో పాల్గొని తమ హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి సుమారు 16 నెలలు గడుస్తుందని అన్నదాత సుఖీభవ రాష్ట్రప్రభుత్వం ఎంత రైతుల ఖాతాలో జమా చేసిందని ప్రశ్నించారు. రైతులు పంట వేసినప్పుటి నుంచి యూరియా కోసం పడిగాలుపు రైతు సేవా కేంద్రాలకు , వ్యవసాయ సహకార పరపతి సంఘాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు వస్తుందో ఒక్కసారి కూటమి ప్రభుత్వం అలోచించుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ కూడా రైతులు యూరియా కోసం ఇంత ఇబ్బంది పడలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎంత ఇచ్చారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎంత ఇస్తుందో రైతులు అంతా గమనిస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడం, తెలుగుదేశం ప్రజాప్రతినిధులు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ తరలించి సొమ్ము చేసుకుంటున్న విషయం అందరికి తెలుసునని అట్టి వారిపై చట్టపరమైన చర్యతీసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులు వైకాపా ప్రభుత్వం అలాగే ఉచిత పంట భీమాను పునరుద్ధరించాలన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఎక్కడ పడితే అక్కడ దౌర్జన్యాలు చేస్తూ కనుసైగల్లో పెట్టుకోవాలని పుణ్యక్షేత్రం శ్రీశైలంలో అటవీశాఖ అధికారులుపై దాడి చేసి కూడా నేను చేయలేదు అనడం ఎంతో విడ్డూరమన్నారు. ఎమ్మెల్యే స్వంత మండలం అయిన వెలుగోడులో గణేష్ నిమర్జనం రోజు రెండు వర్గా మధ్య చిన్న సమన్వయంలోపం వచ్చి ఘర్షణ వాతావరణం ఉంటే ఎమ్మెల్యేగా ఉంటూ ఏమి తెలియకుండా ఉండడం ఎంత వరకు సబబుమన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని రాబోయే 6నెలల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్నింటికి లెక్క కట్టుతారన్నారు. మంగళవారం అన్నదాత పోరుకు రైతులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా అయన పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు దేశం తిరుపంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వంగాల వెంకట్రామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, యేసురత్నం, నసురుల్లాఖాన , శ్రీనివాసులు, తెలుగు నాగరాజు, ఎంపీటీసీ చాంద్‌బాషా, సయ్యద్ అన్సారి, గోవర్ధన్, షాషాఖాద్రి, గోవిందు, అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సోమశీలకు నీటి సరఫరా దెబ్బకు.. వల్లంపాడు రైతులు విల..విల..!

: కుందూ నది ఉధృతికి 500ఎకరాల పంటభూములో ఇసుక మేటలు.. అదుకోవాలంటున్న రైతులు

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 7,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ఉన్న సోమశీలకు నీటి సరఫరా దెబ్బకు వల్లంపాడు రైతులు విల విలాడుతున్నారు సోమశీల దెబ్బ వల్లంపాడు అబ్బా అంటున్నారు. వివరాలోకి వెళ్లితే కూందు నది గత 25 రోజులుగా ఉధృతంగా ప్రవహిస్తుంది. దీనితో దాని పరిసర ప్రాంతాల గ్రామాలోకి భూములు పూర్తిగా నీటి మునిగాయి. ఏకంగా 25 రోజుల నుండి పంట భూములు నీటిలో మగ్గుతున్నారు. దీనికి ప్రబావము వల్ల రెండు జిల్లాలోని చాలా గ్రామాల రైతులు విలవిలాడుతున్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని బండిఅత్మకూరుమండలంలోని కొన్ని గ్రామాలు నంద్యాల మండలంలోని తోగడుచూడు, తెల్లపురి, రాయపాడు, పుసులూరు, మద్దూరు, వల్లంపాడు, లింగాల, కలుగొట్ల, రేవనూరు, జోలదొరాశి, కంపమల్ల, భీమునిపాడు,క్రిష్టిపాడు, హరివరము, అల్లూరు. గుల్లదుర్తి, మాయలూరు, సుద్దమల్ల, నర్సిపల్లె, ఉయ్యాలవాడ,రూపగుడి, పెద్దయమ్మ నూరు, బోడెమ్మనూరు కడప జిల్లాలో గ్రామాల్లో సోమశీల నీటి సరఫరాకు రైతుల పొలాల్లోఇసుక మూటు వేశాయని రైతులు అంటున్నారు. ముఖ్యంగా వల్లంపాడు గ్రామంలో దాదాపు 500ఎకరాల్లో ఇసుక మేటు వేయడము రైతులు విలవిలాడుతున్నారని సర్పంచు గార్లపాటి జగదీశ్వరెడ్డి చెప్పారు. అదివారము కుందూనది ఉధృతి తగ్గడముతో పోలాలు బయపడ్డాయని అయన చెప్పారు వాటిని రైతులందరితో కలిసి పరిశీలించడము జరిగిందని చెప్పారు. దాదాపు 500ఎకరాల్లో మొత్తం ఇసుక మేటువేశామని చెప్పారు. సోమశీలకు నీరు పంపవచ్చు కాని ఇక్కడున్న రైతుల బాదలు అర్థము చేసుకోవాలని అయన ప్రభుత్వము డిమాండు చేశారు. కావున వెంటనే ఇసుక మేటలు వేసిన పొలాలను పరిశీలించి రైతులను అదుకోవాలని అయన కోరారు.



## హిందువుల మనోభావాలు దెబ్బతియొద్దు

**నంద్యాల హాస్పటల్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వినాయ మండపాల వద్ద మాంసాహారం వడ్డించిన వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వినాయక నిమజ్జనం సంధర్భంగా వైసిపి నాయకులలు మాంసాహారం భోజనం పెట్టడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమేనని, వైసిపి నాయకులకు హిందువులు అంటే ఎందుకు వివక్ష, గత వైసిపి ప్రభుత్వ హాయాంలో హిందూ దేవాలయాలలను ధ్వంసం చేసిఇష్టారాజ్యంగా వ్యవహారించారని ఆయన తెలిపారు.. మతమార్పిడీలు చేయడంతోనే ప్రజలు వైసిపికి ఎన్నికలలో గుణపాఠం చెప్పారన్నారు. కావున ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఈనెల 13వ తేదీన జాబ్ మేళా..

: రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో ఈనెల 13వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డి సి ఆధ్వర్యంలో సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాబ్ మేళా ఉంటుందన్నారు. 21కు పైగా బహుళ జాతీయ కంపెనీలు వస్తాయని ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం కలిగిన అభ్యర్థులు కూడా హాజరు కావచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.15,000/ నుండి రూ.30,000/ వరకు వేతనం మరియు ఇతర అలవెన్సులు ఉంటాయన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ తప్పకుండా ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్. ఆనంద్ రాజ్ కుమార్, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయి తేజ, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరం



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** కర్నూలు జిల్లా ఉషా అసోసియేషన్ అధ్యక్షులు బిజినేపల్లి సందీప్. టీజీవి టీజీబీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో యూనివర్సల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆదివారం నాడు పెద్ద మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్టు గ్రేడింగ్ టెస్టులు 25 మంది చిన్నారులకు నిర్వహించినట్లు డైరెక్టర్ టి శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉషా అసోసియేషన్ అధ్యక్షులు బిజినేపల్లి సందీప్. విచ్చేసి మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు కరాటే ఉషా లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కరాటే వల్ల పట్టుదల ఏకాగ్రత మెమొరీ పవర్ సాహసం పెరుగుతుందని ప్రత్యేకంగా మహిళలు నేర్చుకుంటే మీరు ఎక్కడికి వెళ్లినా ఆత్మ రక్షణకు తోడ్పడుతుందని అన్నారు అనంతరం కలర్ బెల్ట్ లు సాధించిన విద్యార్థులకు బెల్టులను సర్టిఫికెట్లను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సి శ్రీనివాస వర్మ ఎగ్జామినర్లుగా క్రాంతి హేమలత పాల్గొన్నారు

## ఖగ్గల్లులో చోరీ...

– రూ.30 వేలు నగదు, 50 తులాల వెండి,
2 తులాల బంగారం అపహరణ

**మంత్రాలయం, సెప్టెంబరు7, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖగ్గల్లు గ్రామంలో చోరీ జరిగింది. వివరాల మేరకు... గ్రామానికి చెందిన బోయ వీరేష్ అనే వ్యక్తి ఇంట్లోకి దుండగులు ప్రవేశించి ఇంట్లో ఉన్న సుమారు రూ.30 వేలు నగదు, 50 తులాల వెండి నగలు, 2 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీంతో పరిశీలించడం జరిగిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మహానంది ఆలయం మూసివేత

**మహానంది, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** సంపూర్ణ చంద్రగ్రహనం సందర్భంగా మహానంది ఆలయాన్ని మూసివేశారు. ఆదివారం రాత్రి గ్రహణం వస్తుండడంతో ఈవో శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు ఏఈవో మధు ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతు శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్‌శర్మ, శంకరయ్య శర్మ, ప్రకాశం శర్మ, రాజరత్తయ్య బాబు, మహేష్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బింబ సంరక్షనార్థమైన దర్భ కూర్చలు, దర్భపవిత్రములు సమర్పించి ఆలయం మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయాన్ని సంప్రోక్షణ చేసి భక్తులకు శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్ల దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి,సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, మనోజ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

